

# బాబా కథలు

— మహర్షి

## ఆడంబరము-అనర్థము

(భగవాన్ శ్రీసత్య సాయి బాబా "చిన్నకథ" జగత్ప్రసిద్ధం. అది అన్ని భాషల వారికి చిన్న కథే. ఆ చిన్న కథలో ఎన్నో భావార్థాలు, గూడార్థాలు నిక్షిప్తమై వుంటాయి. వాటి ఆస్వాదించి, ఆచరించి తరించండి. భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి దివ్యోపన్యాసాలనుండి స్వీకరించి రచించిన ఆర్. సీతాలక్ష్మి గారి చిన్నకథ ఆధారము— మహర్షి)

ఒకసారి మన దేశమునుండి ఎనభై మంది గల ఒక బృందము న్యూయార్క్‌లో జరిగే సమావేశాలకు వెళ్ళింది. న్యూయార్క్‌లో ఈ బృందానికి అధునాతనమైన వసతి గృహంలోబస ఏర్పాటు చేశారు. ఈ బృందం నాయకుడు తన వారందరూ ఆ భవనంలోకి అన్నింటికంటే పైన వున్న 80వ అంతస్తులో ఉండవలెనని ఉబలాటపడి, ఆ విధముగా 80వ అంతస్తులో బస ఏర్పాటు చేయించాడు.

ఒకరోజు సాయంత్రం వీరందరూ కలసి న్యూయార్కు సిటి అంతా చూసి, వారికి కావలసిన వస్తువులు చాలా కొనుక్కున్నారు. స్వదేశానికి వచ్చిన తరువాత స్నేహితులకు, బంధువులకు ఆ వస్తువులను సగర్వంగా చూపి ఆనందింపచేయాలనే ఆలోచనతో చాలా ఉత్సాహంగా వసతి గృహాన్ని చేరుకున్నారు. అయితే ఆ సమయంలో హఠాత్తుగా విద్యుత్ సరఫరా అంతరాయం కలిగి లిఫ్ట్ పని చేయడం ఆగిపోయింది. ఈ బృందంలోని వారందరు 80వ అంతస్తు వరకు మెట్లెక్కుతూ వెళ్ళవలసి వచ్చింది. అయితే కొన్ని వస్తువులను కూడా మోసుకెళ్ళడం శ్రమతో కూడిన పని. పైగా చాలా సమయం పడుతుంది. కనుక శ్రమమరచి పోవుటకు, కాలం సునాయాసంగా గడచిపోవుటకు ఒక ప్లాన్ వేసుకున్నారు. బృందం నాయకుడు ప్రతి ఒక్కరూ తన జీవితాశయాలను ప్రస్తావించవలసిందిగా సభ్యులనందరినీ అడిగాడు. ఆ ప్రకారం 79వ అంతస్తు వరకు నడచి వెళ్ళారు. ఇంతవరకు 79 మంది వారి జీతవితాశయాలను వివరించారు. ఇంక 80వ అంతస్తు చేరాలి. ఆ బృందం నాయకుడు తన జీవితాశయాన్ని చెప్పవలసి వున్నది. కానీ అతని వంతు వచ్చినా అతడేమీ మాట్లాడక పోవడం ఇతర సభ్యులకు చాలా ఆశ్చర్యం కలిగించింది. అసలు ఈ విధముగా మాట్లాడమని కోరింది అతనే. మిగిలిన వారందరూ అతనిని మాట్లాడమని, ఆ ప్రసంగానికి ముగింపు పలకమని కోరారు. అప్పుడు ఆ బృందం నాయకుడు అతి దీనవదనంతో ఓడిపోయిన వానివలె మొహంపెట్టి "మిత్రులారా! నా జీవితధ్యేయం ఏమో కాని, నా ప్రస్తుత కర్తవ్యం, ధ్యేయం కూడా మొదటి అంతస్తులో నేను మరచిపోయి వదిలిపెట్టిన మన గదుల తాళం గుత్తిని ఈ 79 అంతస్తులూ నడుస్తూ దిగి మరల నడుస్తూ ఎక్కిరావటం అంటూ నాపోయాడు. అన్నిటికంటే పై అంతస్తు అయిన 80వ అంతస్తులో వుండాలనికోరుకున్నది వారే కదా! ఈ కష్టము అందరూ కోరితెచ్చుకున్నదే మ రి.

ఇదే ఆధునిక మానవుని పరిస్థితి దుస్థితి. నేటి మానవుడు ఆడంబరాలకు పోయి లేనిపోని అనర్థాలను కోరి తెచ్చుకుంటున్నాడు. అంటున్నారు భగవాన్ శ్రీ సత్యసాయి బాబాగారు. ఆయన చెప్పిన వాటిని మనం ఆచరిస్తే జీవితాలకు కొంతలో కొంత సుఖ శాంతుల్ని పొందగలమేమో ఆలోచించి ఆచరించండి. ప్రయత్నం మానవునిది. ఫలితం భగవంతునిది.

జనజీవన స్రవంతిలో నిత్యం ఎదురయ్యే సమస్యలకు.

కల్తీ, అక్రమ వ్యాపార పద్ధతులకు.

ప్రభుత్వ, ప్రైవేట్ సర్వీసుల్లో మోసాలకు.

నష్టపోయిన సందర్భంలో పైసా ఖర్చులేకుండా నష్టపరిహారాన్ని వడ్డీతో సహా చట్టప్రకారం అందించే సలహాలతో 'వినిమయవేదిక' మీకు సహకరిస్తుంది.

## వినిమయ వేదిక

దైనందిన జీవితంలో ఎదుర్కొనే సమస్యల తోరణాలకు పరిష్కారం చూపించే 'మణిమయవేదిక', ఈ 'వినిమయవేదిక'.



ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మెన్
మందడి కృష్ణారెడ్డి

నిర్వహించే ఈ శీర్షిక 'మయూరి' పాఠకులకు సగర్వ కానుక.

మీ సమస్యలు, సందేహాలు సంపాల్సిన చిరునామా—

మందడి కృష్ణారెడ్డి,
కన్స్యూమర్స్ ఆవేర్‌నెస్, రీసెర్చ్ సొసైటీ,
పోస్ట్‌బాక్స్ నెం: 3, ఖైరతాబాద్
(హెచ్.పి.ఓ.)
హైదరాబాదు—500 004.